18 సూర్య www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 1 జనవరి 2025 పేజీలు : 8

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## మేడ్చల్ కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31)ః "కొత్త ఏడాది ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశయాలు, కొత్త విజయాలకు నాంది కావాలి" అని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. ప్రజలు తమ జీవితాలకు స్పష్టమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, వాటిని సాధించేందుకు ప్రణా ళికా బద్ధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. కావలసినంత ధైర్యం, సరికొత్త ఆలోచనలు, మంచి ఆశయాలతో ముందుకు సాగి విజయవంతమైన జీవి తాలను నిర్మించుకోవాలని ఆకాంక్షిస్తూ, జిల్లా ప్రజలందరికీ 2025 నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఏడాది ఒక కొత్త అవకాశం దానిని సద్వి నియోగం చేసుకోవడమే విజయానికి చిహ్నం అని కలెక్టర్ గౌతం పేర్కొన్నారు.

## లక్షలు వెచ్చించారు...

# నిరుపయోగంగా వదిలేశారు..!

**ఆమనగల్లు మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్డుపక్కన నిరూపయోగంగా పూలకుండీలు**



పట్టించుకునేవారు లేక వాహనాల రాకపోకలతో ధ్వంసమైన కుండీలు

ఆమనగల్లు, మేజర్న్యూస్ (డిసెంబర్ 31): పట్టణ సుందరీకరణలో భాగంగా ఆమనగల్లు మున్సిపాలిటి అధికారులు గతంలో స్థానిక శ్రీశైలం- హైద్రాబాద్ జాతీయ రహదారి మధ్యలో ఏర్పాటుచేసిన డివైడర్లో లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన పూలకుండీలు గతకొంత కాలంగా జాతీయ రహదారి పక్కన నిరూపయోగంగా దర్శనమిస్తూ అధికారుల పనితీరును వెక్కిరిస్తున్నవి. జాతీయ రహదారి డివైడర్ మధ్యలో పచ్చదనం పెంపుకు వివిధ రకాల మొక్కలు నాటడంతో పాటు పూలమొక్కల కొరకు సిమెంట్ కుండీలు కొనుగోలు చేయగా గత కొన్ని రోజుల కిందట కుండీలను డివైడర్ మధ్యలో నుండి తొలగించి జాతీయ రహదారి పక్కన పడవేశారు. దీంతో వాహనాల రాకపోకలకు ఈ కుండీలు తీవ్ర ఆటంకంగా మారడంతో పాటు తరుచు ప్రమాదాలు చోటు చేసు కుంటున్నట్లు స్థానికులు పేర్కొం టున్నారు. అదేవిధంగా పట్టణ సుందరీకరణలో భాగంగా పూలమొక్కల ఏర్పాటుకు లక్షల రూపాయల ప్రజాధనంతో కొనుగోలు చేసిన ఈ కుండీలను భవిష్యత్ అవసరాల దృష్ట్యా నర్సరీల్లోనో , ప్రభుత్వ స్థలాల్లోనో లేక మున్సిపాలిటి కార్యాలయ ఆవరణలో భద్రపర్చాల్సి ఉన్నప్పటికి స్థానిక మున్సిపల్ అధికారులు తమకేమి పట్టనట్లు సదరు కుండీలను జాతీయ రహదారి పక్కన పడేయడం పట్ల స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పూలమొక్కల కొరకు కొనుగోలు చేసిన కుండీలను సురక్షిత ప్రదేశానికి తరలించి భవిష్యత్ అవసరాలకు వినియోగించాలని పట్టణ ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



లక్షల రూపాయలతో కొనుగోలు చేసి రహదారి పక్కన ఉంచిన పూలకుండీలు

## జిల్లా ప్రజలకు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- బొకేలు వద్దు పుస్తకాలు, పెన్సిల్లు, దుప్పట్లు తీసుకుని రండి
- న్యూ ఇయర్ విషెస్ చెప్పేందుకు వచ్చే వారికి కలెక్టర్ సూచన




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 31):ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ శుభాకాంక్షలు తెలిపారు. 2025 వ సంవత్సరం జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయు రారో గ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలాషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపును అందించే సంవత్సరం కావాలని ఆయన అభిలషించారు.తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్ప గుచ్చాలు తీసుకురావద్దని ఆయన తెలిపారు.అధికారులకు బొకేలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, బ్లాంకెట్స్,విద్యార్థులకు ఉపయోగ పడే ఇతర సామగ్రి ఇవ్వాలని ఆయన సూచించారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు బొకేలు, పుష్ప గుచ్చాలు తేవొద్దని, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అయ్యప్పస్వామి ఆశీస్సులతో

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- అగర్మియాగూడలో అయ్యప్పకి ప్రత్యేక పూజలు



కందుకూరు, మేజర్న్యూస్ ( డిసెంబర్ 31): అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని అగర్మియాగూడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపడిపూజ, ఇరుముడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించే అయ్యప్ప స్వామి పూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాని స్వామి కరుణాకటాక్షాలు ప్రజలకు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్రెడ్డి, నాయకులు వడ్డేపల్లి రేవంత్రెడ్డి, ఈర్లపల్లి భూపాల్రెడ్డి, లిక్కి జంగారెడ్డి, లక్ష్మీనర్సింహారెడ్డి, డిల్లీ గణేష్, చంద్రయ్య, మేఘనాథ్రెడ్డి, నవీన్, దేవేందర్, ప్రకాష్రెడ్డి, కొండల్రెడ్డి, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మేసి.. సొమ్ము చేసుకున్నారు..!




- బాలుడిని కిడ్నాప్ చేసిన గ్యాంగ్
- రూ. 60వేలు పంచుకున్న నిందితులు
- కేసును చేధించిన కరన్ కోట్ పోలీసులు
- వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ నగేష్
- నలుగురు రిమాండ్, ఇద్దరి పరార్

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): డబ్బు కోసం ఏడాది బాలున్ని ఎత్తుకెళ్లిన గ్యాంగ్ మగపిల్లలు లేని వ్యక్తికి అమ్మేసి.. సొమ్ము చేసుకున్నారు. నిందితులు విక్రయించిన బాలున్ని స్వాదీనం చేసుకుని తల్లిదండ్రులకు అప్పగించడంతో తాండూరు మండలం గౌతాపూర్ గ్రామంలో కలకలం రేపిన బాలుడి కిడ్నాప్ కథను కరణ్ కోట్ పోలీసులు సుఖాంతం చేశారు. మంగళవారం తాండూరు రూరల్ సీఐ నగేష్ ,కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డితో కలిసి కేసు వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం చిత్తాపూర్ నుంచి వచ్చిన భాషా భార్య గోరీబీ, ముగ్గురు కుమారులు, అత్తతో కలిసి గౌతాపూర్లోని మల్లన్న దేవాలయం వద్ద ఉంటున్నాడు. ఈనెల 29న రాత్రి గుడి వద్ద నిద్రించగా మరుసటి రోజు ఉదయం వారి ఏడాది వయస్సు ఉన్న హుస్సేన్ అనే బాలున్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి పోయారు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కరణ్ పోలీసులు ఎస్ఐ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో తాండూరు ఇందిరనగర్ కు చెందిన చరణ్, పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ఉండే శంకర్, పద్మమ్మ, హన్మంతు, లక్ష్మీ, సాయమ్మలను నిందితులుగా గుర్తించారు. మిగతా 2లో



# విద్యార్థుల సమస్యల కోసం పోరాడేది ఎస్ఎఫ్ఐ

## –చేవెళ్లలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) ః విద్యార్తుల సమస్యల పరిష్కారం కోసమే ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడ శంకర్ అన్నారు. ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వమించి భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్ఎప్ఐ జిల్లా కార్యదర్శి బాయికాడ శంకర్ మాట్లాడుతూ.... 1970లో కేరళలోని త్రివేంద్రంలో ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడిందని, అధ్యాయనం పోరాటం నినాదంతో ముందుకెళ్తుందన్నారు. గత 55 ఏళ్ల నుంచి విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు. ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ గెలవడం అందుకు నిదర్శమన్నారు. విద్యార్థుల సమస్యలపై స్కాలర్‌షిప్స్ ఫీజు రియింబర్స్ ప్రభుత్వ విద్యాసంస్థల సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎస్ఎప్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్, చేవెళ్ల మండల అధ్యక్షులు సమీర్, కార్యదర్శి చందు, మొయినాబాద్ మండలం అధ్యక్షులు చరణ్‌గౌడ్, కార్యదర్శి తేజ, ఎస్ఎప్ఐ నాయకులు అల్లి దేవేందర్, పి.నవీన్, పి.శివ, సందీప్, సాయిచరణ్, సిద్దు, ప్రవీణ్, సంతోష్, సౌమ్య, శ్రావణి, మమత, అమూల్య, గాయత్రి, సంధ్య, లావణ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సంవత్సరంలో భహత్తర పధకాలకు శ్రీకారం

## – మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి

కొత్తూర్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను తూచా తప్పక అమలుచేస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్నట్లు కొత్తూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగల్ల హరినాథ్‌రెడ్డి అన్నారు. 2024లో అనేక సంక్షేమ, అభివృద్ధి పధకాలను పకడ్భందీగా అమలుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 2025 సంవత్సరంలో మరిన్ని భృహత్తర ఫధకాలను అమలుచేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హరినాథ్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కొత్తూర్ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెష్ నాయకులందరికి ఒగ్ల నూతన సంవత్సరాది శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గం సమగ్రాభివృద్ధి చెంది ప్రజలంతా ఆనందమయ జీవనాలు గడుపుతారని ధీమా వ్యక్తం చేశారు.



# అమ్మేసి.. సొమ్ము చేసుకున్నారు..!

**మొదటిపేజీ తరువాయి...** దీంతో వారిని వి చారించగా భాషా వద్ద ఉన్న చెత్త ఏరుకునే క్రమంలో భాషా కుటుంబంతో పరిచయం ఏర్పడింది. వారి వద్ద ఉన్న బాబును అపహరించి అమ్ముకునేందుకు ప్లాన్ వేసినట్లు తేలింది. 29న మద్యరాత్రి పద్మమ్మ, చరణ్, సాయమ్మలు కాపాలాగా ఉండగా శంకర్,హన్మంతు,లక్ష్మీలు బాబును ఎత్తుకుని అక్కడి నుంచి పరారయ్యారు. ఎత్తుకెళ్లిన బాబును పట్టణంలోని కృష్ణ అనే వ్యక్తికి విక్రయించేందుకు మాట్లాడుకున్నారు. కృష్ణకు మొత్తం ఆరుగురు అమ్మాయిలే ఉండడంతో బాబును కొనుగోలు చేసేందుకు సిద్దమయ్యాడు. నిందితులు చెప్పిన విధంగా కోకట్ ఔటర్ రోడ్డు వద్ద నిందితుల నుంచి కృష్ణ రూ. 60 వేలకు బాబును కొనుగోలు చేశాడు. వచ్చిన డబ్బులో ఆరుగురు నిందితులు రూ.10వేల చొప్పున సమానంగా పంచుకుని వెళ్లిపోయారు. మరుసటి రోజు బాలుడి కిడ్నాప్ కలకలం రేపడంతో కృష్ణ అనే వ్యక్తి బాలున్ని మర్పల్లి మండలం పాషాపూర్ కు తీసుకెళ్లాడు. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు కృష్ణ నుంచి బాలుడిని స్వాదీనం చేసుకున్నారు. ఈ కేసు చేధనలో ఎస్ఐ విఠల్ రెడ్డి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీ పుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించడంతో బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం అయ్యింది. ఇందులో




నలుగురిని రిమాండ్ చేయగా, హన్మంతు, లక్ష్మీలు పరారిలో ఉన్నట్లు రూరల్ సీఐ నగేష్ తెలిపారు. స్వాదీనం చేసుకున్న బాలున్ని రూరల్ సీఐ నగేష్ చేతుల మీదుగా తల్లిదండ్రులకు అప్పగించారు. అదేవిధంగా కేసు చేధనలో కీలకంగా పనిచేసిన ఎస్ఐ విఠల్ రెడ్డిని అభినందించి.. కానిస్టేబుళ్లు ప్రతాప్, దస్తప్ప, మహేష్, రవి, నర్సింలు సిబ్బందికి రివార్డులు అందజేశారు.

# ఎవరి పాపమో..చెట్ల పొదలో పసికందు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెం బరు 31) : ఎవరు చేసిన పాప మోగాని పసికందుకు శాపంగా మారింది. ఓ తల్లి కర్కశత్వంతో కన్నపేగును వదిలించుకుంది. అప్పుడే పుట్టిన పసికందును అమానవీయంగా చెట్ల పొదల్లో వదిలేసింది. షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి చాక్లెట్ కంపనీ సమీపంలో మంగ ళవారం కనిపించిన దృశ్యం స్థానికులను కలచివేసింది. గుర్తు తెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన మగ శిశువును చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లారు. అప్పటికే మృతిచెంది ఉన్న పసికందు మృతదేహాన్ని వీదికుక్కలు ఈడ్చుకుంటూ రోడ్డుపై పడవేశాయి. మంగళవారం ఉదయం రహదారి గుండా వెల్లే స్థానికులు ఇది గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు.

# హైదరాబాద్ జోన్ శ్రీ చైతన్యలో ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్ వేడుకలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్ జోన్ శ్రీ చైతన్య స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ఖేల్ మహోత్సవ్ 2024-25 అనే పేరుతో ఘనంగా బడంగ్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్స్‌లో వేడుక గా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మహేశ్వరం మండల విద్యాశాఖ అధికారి కాస్యా నాయక్ మాట్లాడుతూ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఎంతైనా ఉందని, సమయపాలన, భవిష్యత్తు ఆలోచన, క్రమశిక్షణ ఉన్నప్పుడే విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తారని ఈ క్రీడలలో గెలవడం కంటే పాల్గొనటమే ఎక్కువ ముఖ్యమని ఉద్ఘాటించారు. గౌరవ అతిథులుగా విచ్చేసిన తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులకు అత్యున్నతమైన అకడమిక్ కరిక్యులంతోపాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఆటలు, పాటలు, వ్యాయామాలు, కో-కరిక్యులర్ యాక్టివిటీస్‌కి కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ లోకల్ జోన్ స్కూల్స్ ఏ.జీ.ఎం.సయ్యద్ ఖాసీం అలీ మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం తల్లిదండ్రుల ఆకాంక్షల మేరకు, విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం వినూత్నంగా ఆలోచిస్తూనే ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.

# బిజెపి బూత్ అధ్యక్షుల ఎన్నిక




జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో మంగళవారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల ఎన్నికలు నిర్వహించారు. అందులో భాగంగా మామిడిపల్లి గ్రామం 11వ వార్డులోని 351, 352, 353 నుండి బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. 351 బూత్ ప్రెసిడెంట్ గా కే జగదీష్, 352 బూత్ ప్రెసిడెంట్ గా బి గణేష్ యాదవ్, 353 బూత్ ప్రెసిడెంట్ గా ఎన్ ప్రవీణ్ ముదిరాజులను ఎన్నుకోని నియామక పత్రాన్ని అందజేశారు బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పి నరేష్ యాదవ్, కార్పొరేటర్ ఎన్ శ్రీకాంత్ గౌడ్, పార్టీ నాయకులు కే రంగనాథ్, ఎండి నయీామ్, జి గణేష్ గౌడ్, జి పద్మారావు, ఏ రమేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.

## ఆర్య వైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా వనపర్తి బద్రినాథ్ గుప్తా

### బద్రినాథ్ గుప్తాకు పలువురు అభినంధనలు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారిగా మండలంలోని బోడకొండ గ్రామానికి చెందిన వనపర్తి బద్రినాథ్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అద్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గణేష్, రాష్ట్ర పొలిటికల్ చైర్మెన్ చింతల రవి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బద్రినాథ్ గుప్తా మాట్లాడుతూ.. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి, బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను జిల్లా కోశాధికారిగా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. బద్రినాద్ గుప్తా జిల్లా కోశాధికారిగా ఎన్నిక కావడం పట్ల మండల ఆర్యవైశ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# గుడి మల్కాపూర్ మార్కెట్ పాలకవర్గంలో చేవెళ్ల నుంచి ఇద్దరికి అవకాశం

## –గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా పాండు, లక్ష్మారెడ్డి





చేవెళ్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) ః గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గంలో చేవెళ్ల మండ లంలో ఇద్దరికి అవకాశం దక్కిం ది. చేవెళ్ల గ్రామా నికి చెందిన జూకన్నగారి లక్ష్మారెడ్డి, తంగడపల్లి గ్రామానికి చెందిన కుర్వ పాండు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....రైతుల సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. తమ ఎన్ని కకు కృషి చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్యకు రుణపడి ఉంటామని, చేవెళ్ల మం డలంలోని రైతులకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

# విద్యార్థులలో కృషి పట్టుదల ఉంటే విజయాలు సొంతం

**– కెపిఆర్ఐటి వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి**



విద్యార్థులను అభినందిస్తున్న వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) : విద్యార్థుల కృషి పట్టుదలతో పాటు టీమ్ స్పిరిట్ అందరికి ఆదర్శమని కెపిఆర్ఐటి వైస్ చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 5 మంది విద్యార్థులు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రీడలకు ఎంపికైన కె.దీప్తి శ్రేయ, పీ.బన్నీ యాదవ్, పీ.అనన్య రాజశేఖర్, బి.గౌతమ్ రాజ్, మనీషాలను మంగళవారం వైస్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెపిఆర్ఐటి నుండి నలుగురు విద్యార్థులు జెఎన్‌టియు యూనివర్సిటీ టీమ్‌లో, ఒక్కరు ఉస్మానియా విశ్వవిద్యాలయం జట్టులో ఎంపికవడం హర్షనీయమని, ఇది కళాశాలకు గర్వకారణమని అన్నారు. విద్యార్థులు నిత్య సాధన చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమైతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కెపిఆర్ఈఎస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార, కెపిఆర్ఐటి ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర ఎక్లార్కర్, కెపిఆర్ఐటిసిఓఈ ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీనాథ్ కశ్యప్, ఫిజికల్ డైరెక్టర్లు ఏ.రంజిత్, టి.లివిజా తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ రాములుగౌడ్



**బొంరాస్ పేట్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31):** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని,హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలా అభివృద్ధి విషయమై ఆయనతో చర్చించినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం సుధీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్ర మంలో భాగంగా మంగళవారం బాస్ పల్లి, శివారెడ్డిపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్‌లో ఎంపీడీవో లాగిన్‌లో వచ్చినటువంటి ఐదు శాతం ఇండ్లను తిరిగి వెరిఫై చేసి తప్పులు ఉన్న వాటిని సరి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సయేరా, రవి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయ ణ,దితరులు పాల్గొనినారు.

## మున్సిపల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మందడి సురేందర్ రెడ్డి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

# దమ్మాయిగూడా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**: మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి**



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 31):దమ్మాయిగూడా మున్సిపాలిటీ ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజల సంక్షేమం, మున్సి పాలిటీ అభివృద్ధి మా ప్రధాన లక్ష్యం. కొత్త ఏడాది మీ అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు తీసుకురావాలని కోరుకుంటున్నాను. మీ అభివృద్ధి కోసం మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుంది" అని ఆయన తెలిపారు.

## మేడ్చల్ రైతులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బొమ్మలపల్లి నరసింహులు యాదవ్**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 31): 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2025 సంవత్సరానికి కొత్త ఆశలు, ఆశయాలతో స్వాగతం పలుకుదాం, అని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ అన్నారు. మేడ్చల్ జిల్లా ప్రజలు, ముఖ్యంగా రైతు సహోదరులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది. ప్రతి రైతు సంతోషంగా ఉండటం మా అభీష్టమని బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ పేర్కొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**● కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్**



శామీర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్, 31):రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ 2025 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. ప్రజలందరూ కొత్త ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగి సుఖసంతోషాలతో జీవించాలి అని పేర్కొన్నారు.ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర పురోగతి కోసం మా పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది అని నక్క ప్రభాకర్ గౌడ్ తెలిపారు.

# లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**: పార్కింగ్ ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ట్రాఫిక్ అధికారులు

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 31):
నూతన సంవత్సరం సందర్భంగా ఆలయానికి భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో, శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ట్రాఫిక్ ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.కుషాయిగూడ ట్రాఫిక్ సీఐ రామ లక్ష్మణ రాజు, ఎస్సై మధులు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ సమక్షంలో పార్కింగ్ స్థలాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించినట్లు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం అన్ని తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు పేర్కొన్నారు.

## మున్సిపల్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్,31):నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి నూతన సంవత్సరం సందర్భంగా మున్సిపల్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఇప్పటివరకు మున్సిపల్ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తన కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. నాగారం పురప్రగతికి ప్రజల సహకారం అనితర సాధ్యమని, వారి మద్దతు ఎల్లప్పుడూ ప్రోత్సాహకరమని చైర్మన్ చంద్రా రెడ్డి పేర్కొన్నారు.

# రోటిబండ తండా ఘటనలో పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు

బొంరాస్‌పేట్, డిసెంబరు 31 (మేజర్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం రోటిబండ తండాలో జరిగిన ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి విచారణకు హాజరు కావాలని నోటీసులు అందించినట్లు బొంరాస్‌పేట్ ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. లగచర్ల, హకీంపేట పోలెపల్లి గ్రామాల పరిధిలో ఫార్మా ఇండస్ట్రీయల్‌కారిడార్ భూ అభిప్రాయ సేకరణలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్‌ను గిరిజనులు పంచాయతీలో నిర్బంధించి దాడికి పాల్పడిన ఘటనలో మాజీ ఎమ్మెల్యేపై బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. లగచర్ల ఘటనలో ముందస్తు బెయిల్‌పై విడుదలైన పట్నం నరేందర్‌రెడ్డి రోటి బండ తండా ఘటనలో ఈ నెల 2న ఉదయం 11 గంటలకు బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఐవో ముందు హాజరు కావాలని నోటీసులు అందించినట్లు ఎస్సై తెలిపారు.

## పోచారం మున్సిపాలిటీ ప్రజలకు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు

**– చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ప్రజల భాగస్వామ్యంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందుకు తన కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

# కీసరలో మన్నె సుబ్రహ్మణ్యం సంస్మరణ సభ

**ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం : ఆత్మీయులు**

కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్, 31):ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త మన్నె సుబ్రహ్మణ్యం స్మారక సభ మంగళవారం కీసరలో నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కీసర మండలంతో ఆయనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసి, మన్నె సుబ్రహ్మణ్యం కేవలం పారిశ్రామికవేత్తగానే కాకుండా, మానవతావాదిగా ప్రజల సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు.సభలో మున్సిపల్ కార్మికులకు పండ్లు పంపిణీ చేసి, ఆయన సేవా దృక్పథాన్ని స్మరించుకున్నారు. "సేవామూర్తి" మన్నె సుబ్రహ్మణ్యం చేసిన సేవలు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి అని సభలో పాల్గొన్న ఆయన ఆత్మీయులు భావోద్వేగంగా పేర్కొన్నారు.



# మహిళలు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి : డి ఆర్‌డి ఓ శ్రీలత



మహేశ్వరం,మేజర్‌న్యూస్(డిసెంబరు 31): మహిళలు స్వయం ఉపాధితో చిరు వ్యాపారాలతో ఆర్థికంగా ఎదగాలని డిఆర్‌డిఓ శ్రీలత అన్నారు. మంగళవారం మండలంలోని మహేశ్వరం, మన్సాన్ పల్లి, అమీర్ పేట్, తూ(ప్రాఖుర్దు, గ్రామాలను సందర్శించి సెర్ప్ డిఆర్‌డిఓ ద్వారా అమలు చేస్తున్న సూక్ష్మ జీవనోపాదుల క్రింద మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న ఎంటర్ ప్రైసెస్ షాపులను వివిద రకాలకు సంబందించిన ఎంటర్ ప్రైసెస్ షాపులను పరిశీలించారు. మహేశ్వరం గ్రామంలో సాయినాత్ సంఘం సభ్యురాలు అల్లు ఉషారాణి నడిపిస్తున్న సాత్విక బ్యూటీ పార్లర్ సెంటర్‌కు 300000 రూపాయాలను, మన్సాన్ పల్లి గ్రామానికి చెందిన రేణుకా పొదుపు సంఘం అయిన చింథోజు రజిత 200000 రూపాయలతో ఫోటో స్టూడియో, రాంచంద్రగూడ గ్రామ చెందిన మాధురి పొదుపు సంఘం సభ్యురాలైన రుక్మిణి ఎంటర్ ప్రైసెస్ క్రింద 2 లక్షల రూపాయలు ఏర్పాటు చేసుకుని లాభాల బాటలో నడుసుత్నాయని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలో మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి 610 ఎంటర్ ప్రైసెస్ టార్గెట్ ఉండగా 502 పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునే వారికి ఎస్‌బిఐ బ్యాంక్‌ల ద్వారా స్వయం సిద్ద స్కీమ్ క్రింద ఒక్కొక్క యూనిట్ కి ఐదు లక్షల వరకు బ్యాంక్ లోనూ తీసుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజ, ఏపిఎం సత్య నారాయణ, ఏపిఓ పరిమళ, సీసీలు సురేశ్, కుమార్, యాదయ్య, రాజబాబు, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్య జీవిత బీమా కలిగి ఉండాలి : ఎల్‌ఐసీ ఏజెంట్ నాగుల శంకర్‌గురు ప్రసాద్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) : ప్రతి ఒక్కరు ఆరోగ్య జీవిత బీమా కలిగి ఉండాలని ఎల్‌ఐసీ ఏజెంట్ నాగుల శంకర్‌గురు ప్రసాద్ అన్నారు. చేవెళ్ల మండలం గొల్లగూడ గ్రామానికి చెందిన ఎల్‌ఐసీ ఏజెంట్ నాగుల శంకర్‌గురు ప్రసాద్‌కు సంబంధించిన 2025నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం చేవెళ్ల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరికి జీవిత బీమా, ఆరోగ్య బీమా కలిగి ఉండాలని తెలిపారు. ఆరోగ్య భీమా లేకపోవడం వల్ల కార్పోరేట్ ఆసుప్రతుల్లో వేలకు వేలు ఖర్చువుతాయని, ఆరోగ్యబీమా ఉండడం వల్ల కుటుంబ సభ్యులు దైర్యంగా ఉండవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య భీమా, జీవిత బీమా తీసుకోవాలని సూచించారు. ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎల్‌ఐసీ క్యాలెండర్ ఆవిష్కరించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో పాత్రికేయులు గోపాల్, రాజేష్, రాకేష్, మధు, రాజశేఖర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్, రమేష్, సలీం, యాదయ్య, రమేష్, సత్యం, నరేందర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి, బీజేపీ మండల కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదయ్య, నాయకులు తాజుద్దీన్, రాఘవేందర్‌రెడ్డి, విజయ్ తదితరులు ఉన్నారు.

## పీఏసీఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



కందుకూరు,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): ప్రాథమిక వ్యవసాయ సహ కార పరపతి సంఘం కందుకూరు 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.మంగళ వారం పీఏసీఎస్ ఆవరణలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, సంఘం డైరెక్టర్లు, నాయకులు, రైతులతో కలిసి ఆవిష్కరించారు. కార్య క్రమం లోడీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, సంఘం డైరెక్టర్లు సురసాని శేఖర్‌రెడ్డి, నర్ల నర్సింహ, గానుగుపేట అంజమ్మ, కొర్వి యశోద,సత్తినేని వెంక ట్రామ్‌రెడ్డి, సాద పాండురంగారెడ్డి,గౌర పర్వతాలు, చంద్రు నాయక్, సంఘం కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి, రైతులు పొన్న అంజయ్య, ఎడ్ల రామి రెడ్డి, కాకి సత్తయ్య, దర్శన్, బుర్ర రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌భాస్కర్ రెడ్డి దంపతులకు మాజీ జడ్‌పిటిసి సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31):కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి కైలాస్‌పురి మహేశ్వర మహా పిరమిడ్‌లో ఈనెల 21న ప్రారం భమైన ధ్యానమహాయాగం మంగ ళవారం ముగిసింది. ధ్యాన ఉత్స వాలను 11 రోజులపాటు విజయ వంతంగా నిర్వహించిన పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కార్పొలు విజయభాస్కర్‌రెడ్డి దంపతులను లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే రెండో అతిపెద్ద పిరమిడ్ అయిన మహేశ్వర మహాధ్యాన పిరమిడ్ కడ్తాల్ మండలంలో నెలకొల్పి ప్రతియేటా లక్షలాది మందికి ఉచిత భోజన వసతి, ధాయన కార్యక్రమాలు నిర్వహించడంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి కృషిని అభినందించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల ధ్యానులంతా కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకొని 11 రోజులపాటు ధ్యానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని దశరథ్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు జగన్, అంజి, ప్రేమ్, రాజు, భీమన్, శ్రీను, గణేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి : డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారం తమ ప్రధాన కర్తవ్యమని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ శాంతి నగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో ప్రజలకు నాణ్యత ప్రమాణాలతో కూడిన అభివృద్ధిని చేరువ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ ముదిరాజ్, శివ, మున్సిపల్ సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘణంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 31): షాద్‌నగర్ పట్టణంలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఆద్వర్యంలో విద్యార్థులు కళాశాల ఆవరణలో జెండా ఎగరవేశారు. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థి పోరాటాలకు ఎస్ఎఫ్ఐ అనేది ఓ వేగుచుక్కలాంటిదన్నారు. విద్యార్థుల సమస్యలే లక్ష్యంగా 1970 లో కేరళలోని త్రివేద్రంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ విద్యార్థుల సమస్యలతో పోరాడుతూ దేశ వ్యాప్తంగా విస్తరించిందని అన్నారు. విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ఎస్ఎఫ్ఐ ముందుకు పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సుమయిర్, నాయకులు ముఖీద్, షైబాజ్ తదితరులు పాల్గొన్నారు.


## కాలుష్య నియంత్రణమండలి సూచన మేరకు చెత్తను రోడ్లపై కాల్చకూడదు

### నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31) : తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నిబంధనల మేరకు రోడ్లపై ఎక్కడబడితే అక్కడ చెత్తను కాల్చకూడదని నార్సింగి మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారు విడుదల చేసిన పోస్టర్లను చైర్మెన్, కమిషనర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిబంధనలు విధించడం జరిగిందన్నారు. రోడ్లపై చెత్తను కాల్చితే రూ.5 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఎస్ మణిహారిక, డీ.నరేష్, ఏఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా తలారి మల్లేష్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31) : గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా తలారి మల్లేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. గండిపేట్ మండలంలో ఎంతో కీలకంగా పని చేసిన ఆయన సేవలు మెచ్చి ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఖానాపూర్ గ్రామ సర్పంచ్ నుంచి గండి పేట్ మండల ఎంపీపీ వరకు, అలాగే రంగారెడ్డి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని వివరించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా షేక్ జహంగీర్ పుట్టినరోజు వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనను శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# తాండూరులో ఘనంగా జరిగిన
# అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం

- అయ్యప్పస్వామి దీవెనలు తాండూరు సెగ్మెంట్‌పై ఉండాలి
- అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధి కోసం నిధులు ఇస్తా
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దంపతులు

తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): తాండూరు పట్టణంలో మంగళవారం నాడు జరిగిన అయ్యప్పస్వామి మహాపడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహాపడిపూజ అయ్యప్పస్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ మహాపడి పూజ కార్యక్రమం కొనసాగింది. ఈ పూజలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యుల తోపాటు ఆయన సోదరుడైన ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ అధినేత శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ మహపూజకు తాండూరు పట్టణం తోపాటు నియోజకవర్గంలోని తాండూరు,బషీరాబాద్, యాలాల,పెద్దేముల్,కోట్ పల్లి మండలాల తోపాటు పరిగి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. అయ్యప్ప స్వాముల నృత్యాలు, భక్తి పాటలతో హోరెతించారు. స్వామి వారికి సంకీర్తనలు,భజనలు మధ్య అయ్యప్ప స్వామి పల్లకి స్వవ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలు తాండూరు నియోజకవర్గం ప్రజలపై ఉండాలని, అందుకు అనుగుణంగా అభివృద్ధి కూడా చేస్తానని ఆయన వెల్లడించారు. అయ్యప్పస్వామి దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, అందుకు అవసరమైన నిధులను కూడా కేటాయిస్తానని ఆయన పేర్కొన్నారు. అయ్యప్ప స్వాముల వారితో కలిసి భోజనాలు చేసి స్వాములకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీనివాస్ రెడ్డి,కరణం పురుషోత్తం రావు, , దారసింగ్, మురళీకృష్ణ గౌడ్,డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షుడు రవి గౌడ్, ఛైర్మెన్‌లు సురేందర్ రెడ్డి,వెంకట్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న,బషీరాబాద్,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌లు: మాధవ్ రెడ్డి, అంజయ్య తోపాటు నేతలు:వడ్డే శ్రీనివాస్,గోపాల్ రెడ్డి,పలువురు కౌన్సిలర్లు, నియోజకవర్గం లోని మాజీ జడ్పీటీసీ లు,ఎంపీటీసీ లు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



స్వాములకు భోజనాలు వడ్డిస్తున్న ఎమ్మెల్యే.

# నవీన ఆదర్శలో ముందస్తు
# నూతన సంవత్సర వేడుకలు




కొడంగల్, డిసెంబరు 31 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో మంగళవారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలికారు. 2024 సంవత్సరానికి గుడ్‌బై, నూతన సంవత్సరం 2025కు వెల్‌కం చెబుతూ విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు శకుంతల, నాగేంద్రమ్మ, మేరాజ్, సునీత, సంగీత, అరుణ, సన, నాజీయా, అరుణ జ్యోతి, ప్రభాకర్, అతీఖ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


# పదవీ విరమణ అనంతరం
# సంతోషకరమైన జీవితం గడపాలి

- విక్టోరియా సేవల పట్ల అభినందన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా హెల్త్ సూపర్వైజర్ విక్టోరియా పదవీ విరమణ సభ మేడ్చల్ జిల్లాలోని బాలానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టీ. రఘునాథ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విక్టోరియా సుదీర్ఘ సేవలను గుర్తిస్తూ, ఆమె నిబద్ధత, కృషి, రోగుల పట్ల చూపిన మానవతా దృక్పథాన్ని డాక్టర్ రఘునాథ స్వామి ప్రశంసించారు. శాలువా, పూలమాలతో సత్కరించి, పదవీ విరమణ అనంతరం ప్రశాంతమైన, సంతోషకరమైన జీవితం గడపాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య అధికారి డా. శోభరాణి, జిల్లా కార్యక్రమాధికారి డా. మల్లీశ్వరి, ఇమ్యునైజేషన్ అధికారి డా. సరస్వతి, సూపర్వైజర్లు బోగే ప్రకాష్, రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం జుంటుపల్లి ఆధ్వర్యంలో
# 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



యాలాల మేజర్ న్యూస్(డిసెంబర్ 31): మండలం పరిధిలోని జుంటుపల్లి చివరలో తాండూర్ నియోజకవర్గంలోనే ప్రఖ్యాతిగాంచిన పురాతన ఆలయం దట్టమైన అడవి ప్రాంతంలో స్వయంభుగా వెలసిన జుంటుపల్లి క్షేత్రం రెండవ భద్రాదిగా పిలువబడే శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం తరపున 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దేవస్థానం చేర్మెన్ హన్మంత్ రావు ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవీందర్ రావు,జె,శ్యాంసుందర్ రావు దేవస్థానం ఈవో రాజేందర్ రెడ్డి ప్రధాన అర్చకులు వదిరాజ్ జోషి,భక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం ఆలయ చరిత్రను వివరిస్తూ,దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ దేవస్థాన ఆలయం ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందని, ప్రశాంతమైన వాతావరణంలో ప్రకృతి సౌందర్యాల మధ్య గుట్టపైన సీతారామచంద్ర స్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్నది. మందిరంలో భక్తుల కొరకు అనేక రకాల సేవలు,పూజలు, ఉత్సవాలు జరపడం ఆనవాయితీ ప్రకారం విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఆలయ అభివృద్ధికి దాతలు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో రవి గౌడ్, వెంకట్ రాములు, బాబు మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ యాలాల బీసీ సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణ చారి,చెన్నప్ప,శేఖర్ గౌడ్,రామయ్య, సుదర్శన్ గౌడ్,కోయిలకొండ భీములు,భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు అందించాలనే... కొందుర్గు లక్ష్మీదేవి పల్లి పరిగి సాగునీటి ప్రాజెక్టు

ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): దోమ మండల పరిధిలో శివారెడ్డి పల్లి స్వగ్రామం భారతీయ వరి పరిశోధనా సంస్థ–హైదరాబాద్ వారిచే ప్రపంచ నేలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... మన ప్రాంత రైతులకు వ్యవసాయానికి సాగునీరు అందించాలనే పట్టుదలతో కొందుర్గు లక్ష్మీదేవి పల్లి పరిగి సాగునీటి ప్రాజెక్టును మన ప్రాంతానికి తీసుకువచ్చినట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,నీ టిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తో ఇటీవలే మాట్లాడారు. వచ్చే బడ్జెట్ లో ఈ ప్రాజెక్టుకి నిధులు ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని తెలిపారు. ఒక రైతు బిడ్డగా నా ప్రాంతానికి సాగునీరు తీసుకురావడమే నా మొట్టమొదటి కర్తవ్యం, దేశంలో ఇక్కడ లేని విధంగా మన పరిగి భూములో ఏ పంట వేసినా కూడా పండుతుంది. అసలు పండని పంట అనేది లేదు కాబట్టి మనకి సాగునీరు అవసరం ఉంది మన నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు తీసుకొచ్చే బాధ్యత నాది అని తెలిపారు. అదేవిధంగా దేశంలో ఎక్కడలేని విధంగా క్వింటాల్ వరి ధాన్యానికి 500 ఇస్తున్నాం. తెలంగాణను రైస్ బౌల్ ఆఫ్ ఇండియాగా వర్ణించారు అని తెలిపారు. అవగాహనతో గనుక రైతులు పంటలు పండిస్తే ఇంకా ఎక్కువ లాభాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. రైతులకు ఇచ్చిన హామీలను ఏ విధంగా నిలబెట్టుకోలి అనే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని, పండించే ప్రతి ఎకరానికి సంవత్సరానికి 15000 రూపాయలు ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉంది.పంట పండని పొలాలకి రాళ్లు గుట్టలు ఉండే పొలాలకి ఇవ్వమని స్పష్టం చేశారు. పామ్ ఆయిల్ లాంటి పంటలను కృషి చేయాలి అన్నారు. రైతులందరూ పంటలపై అవగాహన పెంచుకొని మంచి రకరకాల పంటలను పండించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే టీ.రామ్మోహన్ రెడ్డితెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, దోమ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, గండిడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ, గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్,దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎంపీటీసీ రాములు, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
1 జనవరి 2025

## మూడు రోజులు పాటు బోయపల్లి రైల్వే గేటు మూసివేత

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** రేపటినుండి శనివారం వరకు 3 రోజుల పాటు బోయపల్లి రైల్వే గేట్ మూసివేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి .జానకి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే శాఖ బోయపల్లీ గేటు నందు రైల్వే ట్రాక్ మరమ్మతులు చేపట్టడం వల్ల మహబూబ్ నగర్ నుండి బోయపల్లి వెళ్ళే మార్గమున గల రైల్వే గేటు 3 రోజుల పాటు మూసి వేయడం జరుగుతుందన్నారు. ప్రజలు, వాహనదారులు ఈ ట్రాఫిక్ మళ్లింపుని దృష్టిలో ఉంచుకుని, ప్రత్యామ్నాయ మార్గమైన కలెక్టర్ బంగ్లా ప్రక్కన గల ఫ్లై ఓవర్ మీదుగా వ్యవసాయ మార్కెట్ ప్రక్కనుండి బొయపల్లి కి వెళ్లాలని తెలిపారు.

## ఘనంగా దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాశ్ రెడ్డి యొక్క జన్మదిన వేడుకలను మంగళవారం అమరచింత మున్సిపాలిటీలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమరచింత ఎత్తిపోతల పథకం అధ్యక్షురాలు కమేట సౌజన్య రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన వేడుకల సందర్భంగా కేకును కట్ చేసి దేశాయి ప్రకాశ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షుడు సయ్యద్ కలాం పాషా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ ఏ. రాజు, చిన్న వెంకటరెడ్డి, నరసింహులు గౌడ్, మహంకాల విష్ణు, క్యామ భాస్కర్ శ్యామ్, ఐ .రామ్ రెడ్డి, తాటికొండ రమేష్, మార్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పారిశ్రామిక విధానాన్ని స్పష్టం చేయాలి
### బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ముందుగా పారిశ్రామిక విధానాన్ని స్పష్టం చేయాలని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ భూసేకరణ చట్టం ప్రకారం సాగుకు అనువుగా లేని భూములను మాత్రమే ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం సేకరించాలి.కానీ రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం కొడంగల్ ప్రాంతంలో 1130 ఎకరాల భూములను సేకరించాలని ప్రయత్నిస్తుండడం ఏ విధానమని ప్రశ్నించారు. ఈ ప్రాంత భూములన్నీ పచ్చని పంట పొలాలే అని తెలిసి కూడా భూములను సేకరించాలని కమ్యూనిస్టులు డిమాండ్ చేయడం విచిత్రం అని అన్నారు. ఎవరి ప్రయోజనాల కోసం ప్రైవేట్ కంపెనీల కోసం ప్రభుత్వం భూములు సేకరించాలని అంటే కంపెనీలకు భూములు సేకరించి పెట్టే దళారీగా మారారా అని పేర్కొన్నారు. అసలు భూములు ఇవ్వమని పోరాడుతున్న ప్రజల వద్ద ఇలాంటి పిలుపును ఇవ్వడం ప్రజావ్యతిరేకం అని ప్రజలు గుర్తించాలన్నారు.ఈలాంటి వారి మాయ మాటలు నమ్మకుండా తమ భూముల రక్షణ కోసం పోరాడాలనీ పిలుపు నిచ్చారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పారిశ్రామిక విధానం ఏమిటో, ఎలాంటి పరిశ్రమలు గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారో బహిరంగంగా ప్రకటించాలనీ డిమాండ్ చేశారు.

## పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలోని మౌలికవసతులను మరియు మధ్యాహ్న భోజన సౌకర్యాలను పరిశీలించడం జరిగింది. ఈ పర్యటన వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో మండల కాంగ్రెస్ నాయకులు చేపట్టడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లకు నాణ్యమైన చదువు మరియు భోజనం అందించడం జరుగుతుంది అని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత ఇటీవల పాఠశాలకు కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపురం మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ,మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఈ కురుమన్న, నాగసానిపల్లి గ్రామ ప్రాతమిక పాఠశాల మాజీ విద్య కమిటీ అధ్యక్షులు విష్ణువర్ధన్ ,గ్రామ యువజన నాయకులు పరుశురాముడు ,కిరణ్, జి వీర బ్రహ్మం మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువత, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అవినీతికి కొమ్ముకాస్తూ ప్రజలపై అక్రమ కేసులు చేస్తున్న ఐజ ఎస్సై విజయ్ భాస్కర్
### - ఐజ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షవలి ఆచారి





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అయిజ పట్టణంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఐజ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ అవినీతికి పాల్పడుతూ ప్రజలపై అక్రమ కేసులు పెడుతున్నాడని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి కార్యలయంలో జిల్లా ఏస్పి తోట శ్రీనివాసరవు కి వినతిపత్రం అందజేశామని మాకు డబ్బులు ఇచ్చే వ్యక్తికి వత్తాసు పలుకుతూ, మా పైనే కేసు చేసిన ఐజ ఎస్సై గురించి ఫిర్యాదు చేశామని తెలిపారు. మా తమ్ముడు కె.వెంకటరమణ ఆచారి తండ్రి కె. వీరేశచారి నివాసం అయిజ వృత్తి బిజినెస్, అను మా తమ్ముని నా పేరట అగ్రిమెంట్ కాబడిన ల్యాండ్ 11 ఎకరాల 25 గుంటలు భూమిని ఏ. గజేంద్ర గౌడ్ తండ్రి ఏ. ఈరన్న గౌడ్ నివాసం తూముకుంట అను వ్యక్తికి ఎకరానికి 26 లక్షల 50 వేల రూపాయల చొప్పున 11 ఎకరాలు 25 గుంటల భూమిని అమ్మడం జరిగింది. ఈ యొక్క భూమిని ఏ గజేంద్ర గౌడ్ అనే వ్యక్తి ఎవరి పేరిట అయితే కోరుకున్నారో వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగింది. రిజిస్ట్రేషన్ సమయంలో మాకు ఒక కోటి 55 లక్షల, 6 వేల రెండు వందల యాభై రూపాయలు ఇవ్వడం జరిగింది( తీసుకున్నాను). మిగతా అమౌంట్ ఒక కోటి 53 లక్షల ను వాయిదాల పద్ధతిన చెల్లిస్తానని చెప్పి పెద్దల సమక్షంలో బాండ్ రాసి ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు ఆ యొక్క అమౌంటు ఇవ్వకపోగా ఫోన్ లిఫ్ట్ చేయకుండగా ఊరు వదిలి దాదాపు రెండు నెలల పాటు ఎవరికీ కనబడలేదు. ఇట్టి విషయాన్ని అయిజ ఎస్సై కి అక్టోబర్ 10 వ తారీకు రోజు నా తమ్ముడు కంప్లైంట్ చేయడం జరిగింది. ఈ కంప్లైంట్ ఇచ్చిన తర్వాత ఎస్సై ఏ. గజేంద్ర గౌడ్ ని మా దగ్గరకు పంపి బాండ్ రాసి ఇవ్వమని చెప్పి పంపించడం జరిగింది. ఎస్సై ఏమి చెబితే అది ఏ గజేంద్ర గౌడ్ చేసేవారు. బాండు రాసి ఇచ్చిన తర్వాత ఎస్సై ఏ. గజేంద్ర గౌడ్ ని ఇతర రాష్ట్రాలకు పంపించడం జరిగింది. పైగా ఎస్సై ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోకపోగా ఆ వ్యక్తిని ఇతర రాష్ట్రాలకు పంపించడానికి మూల కారణం ఎస్ఐ ఏ ఈ విషయాన్ని మా అన్న మాస్టర్ షేక్షావలి ఆచారి కి నా బాధ చెప్పుకోగా మా అన్న గజేంద్ర గౌడ్ అనే వ్యక్తిని గత నెల రోజులు నుండి ఎక్కడ ఉన్నాడు అని వెతికి ఇతర రాష్ట్రాల్లో ఉన్నాడని తెలుసుకొని అహ్మదాబాద్ కి వెళ్లడం జరిగింది. అక్కడ గజేందర్ గౌడ్ అని పేరు కాకుండా రోలెక్స్ బాయ్ అనే వ్యక్తిగా పేరు మార్చుకొని అక్కడ చలామణి అవుతున్నాడు. అక్కడ బిట్కాయిన్లు డాలర్ల పేరుతో అక్కడ కూడా జనాలను మోసం చేస్తూ ఇతర దేశాలకు వెళ్ళమని ఐజ ఎస్ఐ. సలహా ఇస్తూ నేను చూసుకుంటానని పంపడం జరిగింది. కానీ మేము ఇతర దేశాల్లో (బ్యాంకాక్) ఉన్న గజేంద్ర గౌడ్ ఆచూకీ తెలుసుకొని అక్కడికి వెళ్లి రెండు రోజులు ఉండి మహా కష్టంగా ఇండియాకు తీసుకుని వచ్చి అయిజ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. అప్పజెప్పే సమయంలో గజేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఎస్సై నా బిజినెస్ లో పార్టనర్ నా మీద చిన్న ఈగ కూడా వాలనీయడు. నా మీద కేసు కూడా పెట్టడు అని శపథం చేయడం జరిగింది. ఈ విషయం మీదనే ఎస్ఐ కి 20 లక్షల రూపాయలు ఇచ్చాను అని చెప్పడం జరిగింది. ఆయన చేస్తున్న అక్రమ బిజినెస్ లలో అయిజ ఎస్ఐ కి 50% వాటా ఇవ్వాలని వారు ఇరువురు ఈ విధంగా గద్వాల జిల్లాలో అనేకమంది తో కోట్ల రూపాయలు వసూలు చేసి ఇద్దరు పాలు భాగస్తులుగా ఉండి అనేకమందిని రోడ్డుపైకి తీసుకొచ్చి జీవితాలను నాశనం చేశారు. గజేంద్ర గౌడ్ నీ ఇండియాకు తీసుకొని వచ్చి పోలీస్ స్టేషన్లో అప్ప చెబితే గజేంద్ర గౌడ్ మీద కేసు ఫైల్ చేయకుండా మా పై( మాస్టర్ షేక్ షావలి ఆచారి) మీద కేసు చేసి ఇది సివిల్ మ్యాటర్ మా పరిధిలో లేదు కాబట్టి నేను చేయలేం అంటూ చేతులెత్తేయడం జరిగింది. అలాగే మా ఊర్లో ఒక వ్యక్తి మురళి శెట్టి అనే వ్యక్తి కారు తీసుకొని బయటకు పోయేస్తా అని చెప్పి తన కారును గుజరాత్కు తీసుకెళ్లి అక్కడ ఎయిర్పోర్టో పెట్టడం జరిగింది. అక్కడి నుండి కారును వేరే చోటికి మార్చడం జరిగింది. అక్కడికి మేము వెళ్లి ఎంక్వయిరీ చేయగా ఎవరితో అయితే పెట్టిండు వారిని కూడా ఎస్సై బెదిరించడం జరిగింది. గజేందర్ గౌడ్ ఎస్ ఐ వసూలు చేసిన అమౌంటు వారి యొక్క చెల్లెలు అకౌంట్లో మరియు గజేందర్ గౌడ్ యొక్క ఐదు అకౌంట్లో వేసుకొని ఇద్దరు భాగస్వామ్యంగా పంచుకోవడం జరిగింది. వీటి యొక్క అన్ని ఆధారాలు ఎస్ఐ. గజేంద్ర గౌడ్ తో రోజు వాట్సాప్ కాల్ లో మాట్లాడుతూ ఈ విధంగా అక్రమాలకు పాల్పడి కోట్ల రూపాయలు దండుకొని అరాచకాలు సృష్టిస్తున్నందున ఇట్టి ఎస్సై పై ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నామని అన్నారు. బ్యాంకాక్ నుండి దొంగను పట్టుకుని ఎస్ఐకు అప్పచెబితే నాపై కేసు పెట్టాడు.ఒక వ్యక్తి కాల్ లొకేషన్ తీయాలంటే ఎఫ్ఐఆర్ నమోదు అయిన తర్వాతనే ఇస్తారు. కానీ అలాంటిది కోట్ల రూపాయలు మోసం చేసిన వ్యక్తికి చరవాణిలో పోస్ట్ చేయడం ఎస్సై విజయభాస్కర్ పోస్ట్ చేసిన తీరును ఆధారాలతో మీడియా సమావేశం వారి ముందు ఉంచామని అన్నారు.మీడియా సమావేశం నిర్వహిస్తుండగా మోసం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులు మేము డబ్బులు ఇస్తామని అడ్డగింత చేశారు.ఎస్సై విజయ్ భాస్కర్ పై సమగ్ర విచారణ జరిపి తక్షణం చర్యలు తీసుకోవాలని మీడియా ముఖంగా తన ఆవేదనను తెలియజేశారు.

## ప్రజల పౌర హక్కులపై అవగాహనా కల్పించిన పోలీసు, రెవిన్యూ అధికారులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానం ల గురించి, పి ఓ ఏ,(పోక్సో చట్టం), పిసిఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు.కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్య%శీ%గా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణంలోని వెంకటేశ్వర లాడ్జ్ ఫంక్షన్ హాల్, వట్టంరవి ఫంక్షన్ హాల్ ఆధ్వర్యంలో అధినేత వట్టం రతన్ కుమార్ గుప్తా – అనూష చేతుల మీదుగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అభిమానులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వట్టం రతన్ కుమార్ గుప్తా మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏటా 3000 క్యాలెండర్లను ముద్రించి అందరికీ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనాథ్ , శివన్న, మల్లికార్జున్, రాజు, సత్యం, మహేష్, రఘు, ఆదిత్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మంగళవారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2025 జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ బాలికల పాఠశాల మరియు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి దాదాపు 40 మంది విద్యార్థినివిద్యార్థులతోసావిత్రిబాయి పూలే జీవితచరిత్ర పై వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ బి రమేష్ ఆదేశాలతో శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె పర్వతాలు ఆధ్వర్యంలో బాల బాలిక విద్యార్థులచే వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ జె పర్వతాలు, మండల ఎస్సి ఫెడరేషన్ యూత్ కన్వీనర్ బి సంపత్ కుమార్, శ్రీరంగాపూర్ పట్టణ ఎస్సీ ఫెడరేషన్ కన్వీనర్ కే చంద్రయ్య, పట్టణ ఎస్సి ఫెడరేషన్ యూత్ కన్వీనర్ వంశీ, వనపర్తి జిల్లా ఎస్సీ ఫెడరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ జె ఆశన్న, కె రవి కుమార్ జూనియర్ కళాశాల మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను
పరిశీలిస్తున్న పీఆర్ డీఈ సుదర్శన్, ఎంపీడీవో ఉషశ్రీ

కొడంగల్, డిసెంబరు 31 (మేజర్ న్యూస్): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతోంది. కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం హస్నాబాద్‌లో ఎంపీడీవో ఉషశ్రీ మంగళవారం సర్వేను పరిశీలించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను తప్పులు లేకుండా యాప్‌లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వేకు వచ్చే సిబ్బందికి ప్రజలు అందుబాటులో ఉండాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించి రాబోయే వర్షాకాలంలో నాటేందుకు మొక్కలను సిద్ధం చేయాలని సూచించారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణి మహిళలు, కిశోర బాలికలకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గ్రామంలోని హరిజన్ చేరి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉండటంతో ఇటీవలే పైకప్పు పెచ్చులూడటంతో పాఠశాలను పీఆర్ డీఈ సుదర్శన్, ఏఈ రవికిరణ్, ఎంపీడీవో ఉషశ్రీ పరిశీలించారు.

# ఉత్తీర్ణత శాతం పెంచాలి

## జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్



జిల్లా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశంలో
మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31): ప్రభుత్వ జూనియర్ కళాశాల వికారాబాద్‌లో వికారాబాద్ జిల్లా అన్ని మేనేజ్మెంట్ల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్. శంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... జిల్లా ఉత్తీర్ణతా శాతాన్ని పెంచడానికి ప్రతి ఒక్క ప్రిన్సిపాల్ కృషి చేయాలని అన్నారు. వార్షిక పరీక్షలు నిర్వహించే ప్రాక్టికల్, థియరీ పరీక్ష కేంద్రాలలో కనీస మౌలిక వసతులైన ఫ్యాన్స్, ట్యూబ్ లైట్స్,కంప్యూటర్, ప్రింటర్ తో పాటు సీ సీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వికారాబాద్ జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా వార్షిక పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తున్నామని రాబోయే వార్షిక ప్రాక్టికల్, థియరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్యార్థులు పరీక్ష వత్తిడి ని అధిగమించేలా మెడిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బాక్ లాగ్ స్టూడెంట్స్ పైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. పరీక్షల నిర్వహణ కోసం తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక పాస్ పర్సెంటేజ్ సాధించడానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రూపా లక్ష్మి,,నర్సింహా రెడ్డి సురేశ్వర స్వామి, బుచ్చిరెడ్డి,కుమార స్వామి, వెంకటేశ్వర్ రావు, నర్సిములు, మూసాఖాన్, బస్వరాజ్, ముజీబ్, ఆంజయ్య మరియు వివిధ మేనేజ్మెంట్ల ప్రిన్సిపాళ్ళు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన ధర్మం అంతరాత్మ గోమాత

## ● బిజెపి మేడ్చల్ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఘట్కేసర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):గోమాత భారతీయ హిందూ సమాజానికి ఆత్మస్ఫూర్తి లాంటిదని, దాని రక్షణ ప్రతి భారతీయుని ధర్మమని బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు 4900 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్న బాలకృష్ణ గురుస్వామి మహాపాదయాత్రను చౌటుప్పల్‌లో కలిసి ఆయన సంఘీభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, భారత జీవన విధానం గోమాతతో ముడిపడి ఉంది. గోమూత్రం, జీవామృతం వంటి అంశాలు భారతీయుల ఆరోగ్యకరమైన జీవనానికి ప్రాముఖ్యత కల్పిస్తాయి. గోవును జాతీయ ప్రాణిగా గుర్తించడం అత్యవసరం అని అన్నారు.అలాగే, కబేళాలకు అక్రమంగా తరలిస్తున్న గోవులను కాపాడుతున్న గొరక్షకుల పట్ల పోలీసు వ్యవహారశైలిలో మార్పు తీసుకురావాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిజెవైఎం అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, బొట్టు పవన్, వంశీ కృష్ణ తదితర గోరక్షకులు పాల్గొన్నారు. గోమాత రక్షణ భారత సనాతన ధర్మానికి పునాది అని ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ● కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికీ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు టీపీసీసీ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలందరూ కొత్త ఆశయాలతో, లక్ష్యాలతో ముందుకు సాగి సుఖసంతోషాలతో జీవించాలి. రాష్ట్రం అభివృద్ధిలో ముందంజలో ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తుంది అని పేర్కొన్నారు.మేడ్చల్ ప్రజల శ్రేయస్సు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## డాక్టర్ టీ. రఘునాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు, మరియు ఆనందం కోసం నిరంతరం కృషి చేస్తున్న జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టీ. రఘునాథ్ స్వామి, ప్రజలందరికీ 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరోగ్యం, ఆనందం, మరియు శ్రేయస్సుతో నిండిన కొత్త ఏడాది మీ జీవితాన్ని అలంకరించాలి అని ఆయన ఆకాంక్షిస్తూ, ప్రతి ఒక్కరు ఆరోగ్య నిబంధనలను పాటించి సంతోషకరమైన జీవితం గడపాలని సూచించారు.

## మేడ్చల్ ప్రజలకు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ● ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): తెలంగాణ రాష్ట్రం మరియు మేడ్చల్ నియోజకవర్గ ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, కొత్త ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగి విజయం సాధించండి. నూతన సంవత్సరం ప్రతి ఇంటా ఆనందం మరియు శ్రేయస్సు నింపాలని కోరుకుంటు న్నాను అని అన్నారు. విద్యార్థులు, యువత లక్ష్యాలు ఏర్పరచుకొని, వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రెండు రోజుల పాటు పత్తి కొనుగోళ్లు బందు

## ● జిల్లా మార్కెటింగ్ అదికారి సారంగపాని

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): నూతన సంవత్సరము సందర్భముగా నేడు కాటన్ మిల్లుల యందు సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు నిలిపివేయనున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాని తెలిపారు. వికారాబాద్, పరిగి మార్కెట్ల పరిదిలోని 6 కాటన్ మిల్లుల యందు స్టాక్స్ ఎక్కువ ఉన్నందు వలన రేపు కూడా కుడా సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందన్నారు. రైతు సోదరులు తమ సమీప ఇతర పత్తి మిల్లులలో తమ పత్తిని విక్రయించగలరని తెలిపారు. రెండు రోజుల పాటు ధరణి కాటన్ మిల్, శ్రీ సాయి బాబా ఆగ్రో టెక్, అయ్యప్ప కాటన్ మిల్స్ ప్రైవేటు లిమిటెడ్, రాకంచెర్ల కాటన్ మిల్స్, శ్రీలక్ష్మి వెంకటేశ్వర ఇండస్ట్రీస్,. నరసింహ కాటన్ మిల్‌లలో కొనుగోలు బంద్ చేయడం జరిగిందన్నారు.

## మేడ్చల్ ప్రజలకు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ● ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31): భారతీయ జనతా పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, నియోజకవర్గ ప్రజలందరికీ 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది మీ అందరి జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, మరియు శ్రేయస్సు నింపాలని కోరుకుంటున్నాను. నూతన ఆశయాలతో ముందుకెళ్లి విజయం సాధించండి అని ఆయన ఆకాంక్షించారు. మేడ్చల్ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# నూతన పాఠశాల భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన



కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులతో మాట్లాడుతున్న
కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి

బొంరాస్‌పేట్, డిసెంబరు 31 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాల్ స్థానంలో నూతన పాంశాల భవన నిర్మాణానికి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు నూతన భవనం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరగా ఆయన స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే మంజూర్ చేయించేందుకు హామీ ఇచ్చారు. అదే విధంగా పార్వతీ పరమేశ్వర ఆలయానికి సీసీ రోడ్డు, కల్యాణ మండలం కోసం గ్రామస్థులు కోరగా అక్కడికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, వెంకటయ్య, నర్సిములు, ఎల్లప్ప, బాబు, రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 2024లో క్రైం రేట్ పెరిగింది

● ఎక్కువ మొత్తంలో సైబర్ కేసులు పెరిగాయి
● రోడ్డు ప్రమాదాలు తగ్గాయి.. ● సైబర్ క్రైమ్స్ పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ● జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 3)ః
వికారాబాద్ 2023 సంవత్సరంతో పోల్చుతే 2024లో క్రైమ్‌రేటు పెరిగినట్లు జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్పి కార్యాలయంలో వార్షిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా 2023లో 3600 కేసులు నమోదు కాగా.. 2024లో 4230 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం సైబర్ నేరాలు ఎక్కువగా నమోదు కావడం జరిగిందన్నారు. ఐదు కేసుల్లో జీవిత ఖైదు విధించడం జరిగిందన్నారు. 2023లో రోడ్డు ప్రమాదాలు 189 సంబవించగా 2024లో 169 జరిగినట్లు తెలిపారు. రోడ్డు యాక్సిడెంట్స్ ను


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి నారాయణ రెడ్డి

కాస్తా తగ్గించగలిగామన్నారు. ఆపరేషన్ మస్కాన్ ద్వారా వెట్టిచాకిరి చేస్తున్న 168మంది చిన్నారులను రిస్క్ చేశామని తెలపారు. ఏడు ఈజ్ టిచింగ్ కేసులు నమోదు చేమగా 19గ్రామాల పరిధిలో నూతనంగా దుద్యాల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ లలో అనుమతులు లేకుండా డీజే పెట్టవద్దు అని యువకులు త్రిబుల్ రైడ్ చేయవద్దు పోలీసులు నిరంతరాయంగా నిఘా నిర్వహిస్తామన్నారు. అనంతరం ఎస్పి నారాయణ రెడ్డి జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరోపణలపై ఆకస్మిక తనఖీ

ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిఎంహెచ్ఓ

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 31) : ఓపి సేవలకు గాను పేషెంట్ల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో మంగళవారం షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రిని డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి ఓపి సేవలకు వచ్చిన రోగులతో ఆయన వాకబు చేశారు. అంతేకాకుండా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓపి సేవలు అందించే క్రమంలో టోకెన్లు ఇచ్చే కాంట్రాక్టు ఉద్యోగి ప్రతి ఒక్కరి నుండి పది రూపాయలు వసూలు చేస్తున్నారనే విషయమై ఆరాతీశారు. నిత్యం ఓపి చిట్టీలను అందించే కాంట్రాక్టు ఉద్యోగి బ్లడ్ యూనిట్‌లను తీసుకువచ్చేందుకు మహబూబ్‌నగర్ వెల్లడంతో అత డి స్థానంలో మరో కాంట్రాక్టు ఉద్యోగి ఓపి చీటీలను అందించారిని డిఎంహెచ్‌వోకు వైద్యులు తెలిపారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ విషయమై పూర్తి స్థాయి విచారణ జరిపి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని తెలిపారు. రోగుల నుండి డబ్బులు వసూలు చేసినట్లు


రోగులతో మాట్లాడుతున్న డిఎంహెచ్‌వో వెంకటేశ్వర్ రావు.

తేలితే అతన్ని ఉద్యోగం నుండి తొలగిస్తామని తెలిపారు. ఈ తనిఖీల్లో డిసిహెచ్ డాక్టర్ చంద్రశేఖర్, డిప్యూటి డిఎంహెచ్‌వో విజయలక్ష్మి, జిల్లా మాస్ మీడియా ఇంచార్జి శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి.. సూర్య దినపత్రిక

● తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు
● నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : ప్రజలకు అధికారులకు ప్రభుత్వానికి వారధిగా ఎప్పటికప్పుడు సూర్య దినపత్రికలో వార్తలు ప్రచురిస్తూ పాఠకుల ఆదరణ అభిమానాలు పొందుతుందని తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు అన్నారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తుందన్నారు. సంచలన కథనాలు, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య దినపత్రిక ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక మండల ప్రతినిధి ఎర్ర లింగం, నోముల గ్రామ మాజీ వార్డు సభ్యులు ఎర్ర


సూర్య దినపత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ రావు

శ్రీనివాస్, పిఎన్‌ఎం కళాకారుడు చిత్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేట్ బ్రిడ్జిపై బిటి రోడ్డు వేయాలంటూ

# మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డికి వినతి


మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న మెట్టు గణేష్ యాదవ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ బ్రిడ్జిపై గుంతలు పడడంతో ప్రమాధాలు జరుగుతు న్నాయని, దానిపై బిటి రోడ్డు వేయించాలని కోరుతూ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన మంత్రి వెంకట్‌రెడ్డి రోడ్లు భవనాల శాఖ అధికారులు బ్రిడ్జిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలంటూ లేఖ రాసినట్లు గణేష్ తెలిపారు. ఈ మేరకు మంత్రికి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

# ఇద్దరు హోంగార్డులు పదవి విరమణ

## సన్మానించిన జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి




వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 31)ః వికారాబాద్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్నా హోం గార్డ్ అధికారి రాములు తాండూర్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తున్నా హోం గార్డ్ అధికారి నారాయణ రెడ్డి నేటితో పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... హోం గార్డ్స్ అధికారులు చేసిన సేవలు ఎప్పటికి గుర్తుంటాయని, రిటైర్మెంట్ అయిన హోం గార్డ్స్ అధికారులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. హోం గార్డ్స్ అధికారులకు ఏదైనా సమస్య ఉంటే తనని నేరుగా సంప్రదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా హోం గార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్, హోం గార్డ్స్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పహాడీ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో ప్రత్యేక ఏర్పాటు చేయాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31):పహాడీ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల నేపథ్యంలో దర్గా సమీపంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్సీ మిర్జా రెహ్మత్ బేగ్, జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్, చైర్మన్ అబ్దుల్లా సాధిని కోరారు. పహాడీ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా మంగళవారం జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎంఐఎం నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ మిర్జా బేగ్ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రాబోయే పహాడీ షరీఫ్ బాబా షెర్ఫుద్దీన్ దర్గా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఉర్సు ఉత్సవాలలో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. దర్గా సమీపంలో మంచి నీటి ట్యాంకర్, వీధిలైట్లు, శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ ఎంఐఎం నాయకులు అహ్మద్ సాది, మున్సిపల్ డిఈ ఇశ్రాత్ ఆయేషా, పహాడీ షరీఫ్ దర్గా కమిటీ సభ్యులు ఆర్ఫాన్, కౌన్సిలర్ సయ్యద్ అహ్మద్, సయ్యద్ యాహియా, షేక్ ఖదీర్, సయ్యద్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను

# ఘనంగా నిర్వహించాలి

**పరిగి ఎమ్మెల్యే టి. రాంమ్మోహన్ రెడ్డి**


**ఉత్సవాల గురించి చర్చిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్**

పరిగి.మేజర్ న్యూస్ (డిసెంబర్ 31). జనవరి నెల 10వ తేదీన వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను పరిగి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా నిర్వహించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం. స్థానిక నాయకులతో కలిసి డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్ల గురించి చర్చించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే టిఆర్ఆర్.**